E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం: 9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 128 బుధవారం, ఏప్రిల్ 15, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

# అలా చేస్తే శాశ్వతంగా నష్టపోతాం

**అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘన నివాళి అర్పించారు**

హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘన నివాళి అర్పించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి ట్యాంక్‌బండ్ వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రొరే టా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్ల సంఖ్య కూడా తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు .కలగాపులగం చేయాలని చూస్తోన్న కేంద్రందళిత, బడుగు, బలహీన వర్గాల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పురుషులతో సమానంగా అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కు కల్పించి సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించారని, మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు



అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోందని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించినప్పటికీ.. ఆ తర్వాత అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే ఇప్పుడు దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని కేంద్రం చెబుతోందని అన్నారు. ఆ ప్రాతిపదిక ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుందని వివరించారు.
ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారుదక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయని, ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారని రేనవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల పెంపుపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, చెప్పిన మాటపై తమ ప్రభుత్వం నిలబడుతుందని పునరుద్ఘాటించారు రేవంత్ రెడ్డి. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటేనని గుర్తు చేశారు. కులగణన చేస్తామని చెప్పి, చేసి చూపించామని అన్నారు.రాజ్యాంగంలో అంబేద్కర్ జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారని గుర్తు చేశారు. దళిత, గిరిజన సావాజిక వర్గానికి మంత్రి పదవులు, ఇతర హోదాలు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని కోరారాయన.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగాదేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని చెప్పారు.

## మోడీ చెప్పిన అతిపెద్ద నిర్ణయాలివేనా

### ఎంపీలకు తేల్చేసిన కేంద్రం..



ఢిల్లీ :లోక్ సభ ప్రస్తుతం ఉన్న 543 సీట్లను 850కి పెంచడంతో పాటు మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఇవాళ క్లారిటీ ఇచ్చింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంతో పాటు, కొత్త నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుంది. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లుల్ని కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు పంపింది. ఈ మేరకు ఈ నెల 18, 19 తేదీల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పెట్టి బిల్లుల్ని ఆమోదిస్తారు.పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు ఉన్న 33 శాతం కోటాకు సంబంధించిన నిబంధనలను సవరించడానికి, , 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడానికి రెండు రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. నియోజకవర్గాలను పునర్విభజన చేయడం ద్వారా కోటాను మరింత సులభంగా అమలు చేయడానికి వీలుగా సీట్లను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్లాన్ ప్రకారం రాష్ట్రాలకు 815 సీట్లు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 35 సీట్లు కేటాయించారు. దీంతో లోక్ సభలో మొత్తం సీట్ల సంఖ్య 850కి చేరుతుంది. ఈ మార్పులు 2029 లోక్‌సభ ఎన్నికల నుండి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.మరోవైపు విపక్షాలు కేంద్రం ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజనను, ముఖ్యంగా 2011 జనాభా లెక్కల డేటాను ఉపయోగించడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. ఈ ప్రక్రియను 2021 జనాభా లెక్కల గణాంకాల ఆధారంగా నిర్వహించాలని ఆప్, ఆర్జేడీ, డీఎంకే వంటి పార్టీలు వాదిస్తున్నాయి. వెనుకబడిన తరగతుల మహిళలకు 'కోటాలో కోరబోతున్నాయి.

## ఎండల్లో బయటకు రావొద్దు..

### ప్రజలకు మంత్రి సీతక్క సూచనలు



హైదరాబాద్, ఏప్రిల్ 14: ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు.ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రేవంత్ సర్కారు దళితులకు అన్యాయం చేస్తోంది

**: హరీష్‌రావు**

హైదరాబాద్: రేవంత్‌రెడ్డి సర్కారు దళితులకు అన్యాయం చేస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు కేటాయించి, వాటిని వినియోగంచడం లేదని విమర్శించారు. ఆ నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో పేద పిల్లల విదేశీ విద్య కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని పెట్టిందని, ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున ఇచ్చి విదేశాలకు పంపిందని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు ఆ పథకాన్ని కూడా నిలిపేసిందని ఆరోపించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవాళ సిద్ధిపేట జిల్లా తడకపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించిన అనంతరం హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. తడకపల్లి గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరిందని ఆయన అన్నారు. గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరిగినా.. అంబేద్కర్ విగ్రహం లేదు అనే ఒక లోటు



ఉండేదని, ఇవాళ ఆ మహనీయుడు విగ్రహావిష్కరణతో ఆ లోటు తీరిపోయిందని చెప్పారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన తడకపల్లి ఉపసర్పంచ్ బైండ్ల సాయిని, ఆయన కుమారుడు నరేందర్‌ను తాను అభినందిస్తున్నానని అన్నారు.
అదేవిధంగా భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఫరిడవిల్లుతున్నదంటే అందుకు కారణం అందుకు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తే కారణమని హరీష్‌రావు చెప్పారు. కొందరు అంబేద్కర్ అంటే దళితులకు సంబధించిన వారు అనే భావనలో ఉంటారని, కానీ ఆయన అందరివాడని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారని చెప్పారు. అంబేద్కర్ విగ్రహాలు పెట్టడం మాత్రమే కాదని, ఆయన ఆశయాలను కూడా అనురించాలని, అప్పుడు ఆయనకు మనం నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు.
ఎస్సీ ఎస్టీలు ఈరోజుల్లో రాజకీయాల్లో, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది అంబేద్కర్ పెట్టిన భిక్ష అని అన్నారు. 'బోధించు.. సమీకరించు.. పోరాడు' అన్న అంబేద్కర్ విధానాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని హరీష్‌రావు సూచించారు. అంబేద్కర్ ఆలోచనలను ప్రజలకు బోధిస్తూ.. జనాన్ని సమీకరించాలని, ఆపై హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్‌లు పెంచుతామని హామీ ఇచ్చి మాట తప్పిందని మండిపడ్డారు. కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.

## తెలంగాణభవన్‌లో అంబేద్కర్‌కు ఘన నివాళులు..

### ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్



హైదరాబాద్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు. పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తోపాటు మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రులు కూడా పాల్గొన్నారు.మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, వీ శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ.. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ దాసోజు నాయకులు ఉన్నారు.

# రేవంత్ వ్యాఖ్యలు అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకం

**: కిషన్ రెడ్డి**

ఢిల్లీ, ఏప్రిల్ 14 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి (ఖఅంష్త్రుఅ=వ౨౨౨) ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావిం చారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు.వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..?బీజేపీ నేత లక్ష్మణ్ వలస పోయారని సీఎం అంటున్నారని.. మరి



ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడా లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపిం చారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది సీఎం చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలి..దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా సీఎం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. సీఎం వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

# అమరావతిలో క్వాంటమ్ రిఫరెన్స్ కేంద్రాల ప్రారంభం దేశంలోనే తొలిసారి

అమరావతి: ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు అందుబాటులోకి వచ్చాయి. 45 లక్షల మందికి క్వాంటం, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చే లక్ష్యంతో వీటిని ఇవాళ సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఒకటి, గన్నవరంలోని మేధాటవర్స్‌లో మరొక క్వాంటం టెస్ట్‌బెడ్‌లను ఆయన జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉందని చంద్రబాబు తెలిపారు. ఇవాళ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో



1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకంగా మారనుందని, భారతీయ పరిశోధకులకు క్వాంటం హార్డ్‌వేర్ పరీక్షించేందుకు అమరావతి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రధాన కేంద్రం అవుతుందన్నారు.అమరావతిలో ఏర్పాటైన ఈ రెండూ టెస్ట్ ఫెసిలిటీలు క్వాంటం టెక్నాలజీలో దేశ సామర్థ్యాన్ని పెంచాయని, కేవలం 8 నెలల్లోనే క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయని చంద్రబాబు తెలిపారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని ఏర్పాటయ్యాయన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు

# కుట్రలు చేస్తున్నాయి

**: భట్టి విక్రమార్క**



ఖమ్మం జిల్లా, ఏప్రిల్14 : దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం ఈరోజు (మంగళవారం) జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ నివాళులర్పించారు.

బుధవారం,
ఏప్రిల్ 15 2026
తెలుగు గళం



## తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 15, ఖమ్మం జిల్లా :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ వీరనారి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఆ సంఘం అధ్యక్షురాలు పి ఆర్ దేవి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులర్పించారు . అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత సమానత్వానికి ప్రతీకంగా నిలిచారు . ఆయన జీవితమంతా పేదల బలహీన వర్గాల అభ్యున్నత కోసం అంకితం చేశారు . అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు . భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు సమాజంలో గౌరవాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్యమణి , సిహెచ్ సత్యవతి , తిప్పర్తి రమ్య , చాట్ల సునీత , కటకం వెంకటలక్ష్మి , ఇనపనురి నాగలక్ష్మి , వరద లలిత , మండల భవాని , నాగటి రమాదేవి , కోటేశ్వరి , భవాని , నాగటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**తెలుగు గళం న్యూస్ అయినవోలు/ఏప్రిల్ 14**

హనుమకొండ జిల్లా:అయినవోలు మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళులర్పించిన వర్ధనపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశి గౌడ్,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 14**

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి సందర్భంగ అంబేద్కర్ విగ్రహానికి మాజీ జడ్పీటీసీ మేడ్డిశెట్టి రాములు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమానత్వం మరియు న్యాయం కోసం ఆయన చూపిన దారిలోనే మనం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అంబేద్కర్ సంఘం నాయకులు, పస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి గోరి విద్యార్థుల ప్రతిభకు గ్రామస్థుల అభినందనలు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**

భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ముఖ్యంగా విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం. ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఉడుత కీర్తన 461 మార్కులు, లోనే అక్షిత బైపీసీలో 426 మార్కులు, మానూరి నవ్య ఎంపీసీలో 458 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇదే విధంగా అబ్బాయిల విభాగంలో అప్పని విక్రమ్ ఎంపీసీలో 460 మార్కులు, ఇంగ్లే సాయి ఎంపీసీలో 457 మార్కులు సాధించగా,ఆవుల మనోజ్ 977 మార్కులు, ఆవుల అంజి 951 మార్కులు సాధించి విశేష ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ముఖ్యంగా షఫీ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకుల సమక్షంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నత ఫలితాలు సాధించి గొప్ప స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇంత మంచి ఫలితాలు సాధించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ,ఇతర విద్యార్థులకు వీరు ంగా నిలుస్తారని పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి

**- ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్య స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**- ఆత్మగౌరవ అస్తిత్వ ఉద్యమాలకు దశాదిశాలు చూపిన స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**

**తెలుగు గళం న్యూస్ మహబూబాద్/ఏప్రిల్ 14**

మహబూబాద్ జిల్లా:కల్వాల గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు గండు శ్రీను సభ్యులందరూ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దిశా దశలు చూపిన స్ఫూర్తిదాత ఆర్థికవేత్త



రాజనీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి అని అన్నారు. పొలిటికల్ పవర్ ఇస్ మాస్టర్ కి అని ఈ దేశానికి పాలకులు కావడమే మన లక్ష్యమని ఇంతకాలం బాధితులుగా ఉన్నాం ఇక మనం పాలకులుగా మారుదామని బహుజనులను చైతన్యపరిచిన మహా పురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. 1931లో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళితులకు హక్కులు కల్పించిన దళిత అభ్యుదయ వారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రపంచానికి జ్ఞానాన్ని పంచి నేడు ప్రపంచం మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం ఈ దేశానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు వార్డు మెంబర్లు గ్రామస్థాయి అధికారులు, వివిధ కుల సంఘ , మహిళా సంఘాలు, యువకులు, గ్రామ ప్రజలు - పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్య స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
ఆత్మగౌరవ అస్తిత్వ ఉద్యమాలకు దశాదిశాలు చూపిన స్ఫూర్తిదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జక్కి అనిత శ్రీకాంత్

**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట రూరల్/ఏప్రిల్ 14**



వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మండల నల్లబెల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దిశా దశలు చూపిన స్ఫూర్తిదాత ఆర్థికవేత్త రాజనీతిజ్ఞుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తి అని అన్నారు. పొలిటికల్ పవర్ ఇస్ మాస్టర్ కి అని ఈ దేశానికి పాలకులు కావడమే మన లక్ష్యమని ఇంతకాలం బాధితులుగా ఉన్నాం ఇక మనం పాలకులుగా మారుదామని బహుజనులను చైతన్యపరిచిన మహా పురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. 1931లో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళితులకు హక్కులు కల్పించిన దళిత అభ్యుదయ వారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రపంచానికి జ్ఞానాన్ని పంచి నేడు ప్రపంచం మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం ఈ దేశానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల దేవేందర్, అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు బిర్రు సామెల్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్,వార్డు మెంబర్లు ముత్యం రేణుక, గ్రామస్థాయి అధికారులు,వివిధ కుల సంఘ నాయకులు,మహిళా సంఘాలు,యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా
# “అరైవ్ అలైవ్” కార్యక్రమం

**ఎస్సై షా ఖాన్ ఆధ్వర్యంలో**
**రహదారి భద్రతపై ప్రతిజ్ఞ**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**

భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించే “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని ఎస్సై-2 షా ఖాన్ అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల యువత, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన ఎస్సై షా ఖాన్ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి నియమాలను పాటించకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సై షా ఖాన్ స్పష్టంగా పేర్కొంటూ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తున్నాయని చెప్పారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. అలాగే “అరైవ్ అలైవ్” కార్యక్రమం ఉద్దేశ్యం ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తించేలా చేయడమేనని వివరించారు. రహదారి భద్రత కేవలం పోలీసులకే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని ఆయన గట్టిగా పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎస్సై షా ఖాన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, యువత, పోలీస్ సిబ్బంది అందరూ కలిసి రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన యువతకు ప్రత్యేకంగా పిలుపునిస్తూ సురక్షిత ప్రయాణం ద్వారా తమ కుటుంబాలకు ఆనందాన్ని అందించాలని, బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎస్సై షా ఖాన్ చొరవతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి అవగాహనను కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచింది.

# రేగొండలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**- వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రభుత్వ న్యాయవాది బొట్ల సుధాకర్**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ పితామహుడు,మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా,ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. రేగొండ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ కొలేపాక బిక్షపతి,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మైస సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. కొలేపాక బిక్షపతి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,ప్రముఖ సంఘసంస్కర్తగా,ఆర్థికవేత్తగా,న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. దళిత,బహుజన వర్గాల సామాజిక,ఆర్థిక అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం వల్లనే నేడు అన్ని వర్గాలకు రాజ్యాంగ పరిరక్షణ లభించిందని వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రభుత్వ న్యాయవాది బొట్ల సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్



గారి కృషి వల్లనే దళితులకు స్వేచ్ఛ,సమాన హక్కులు లభించాయని అన్నారు. తాము ఈరోజు పొందుతున్న హక్కులు,అవకాశాలు అన్నీ అంబేద్కర్ గారి కృషి ఫలితమేనని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మైస సంజీవ్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ గారి విశిష్ట పాత్రను వివరించారు. అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి సరైన రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలేపాక సాంబయ్య మాట్లాడుతూ దళిత, బహుజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ గారి పాత్ర అపూర్వమని అన్నారు. సమాజంలో సమానత్వాన్ని స్థాపించడంలో ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ మాట్లాడుతూ సమానత్వం,సామాజిక న్యాయం కోసం శతాబ్దం క్రితమే పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లంబడి నరేష్,ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మైస రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నమి రవి,మాజీ ఎంపీటీసీలు,బీఆర్ఎస్, బీజేపీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగి,అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పాల్గొన్న వారంతా అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఏప్రిల్ 23--25లో కొత్తగూడెంలో రైతు సంఘం మహాసభలు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 14**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శి టి. సాగర్ తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు వారు పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని రాష్ట్ర కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రైతుల పరిస్థితుల్లో మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు అప్పుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.
గత మూడేళ్ల పోరాటాలను సమీక్షించుకోవడం, భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేయడం మహాసభల లక్ష్యమని తెలిపారు. పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ, పోడు సాగుదారులకు హక్కు పత్రాలు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాలపై చర్చ జరగనుందని వెల్లడించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.
మొదటి రోజు జాతీయ రైతు నాయకులు పాల్గొని ప్రసంగించనుండగా, రెండో రోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. మూడో రోజు నూతన కమిటీ ఎన్నికలు, భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. అఖిల భారత రైతు సంఘం నాయకులు డాక్టర్ అశోక్ దావలే, డాక్టర్ విజూ కృష్ణన్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 14**
డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు రావడానికి ప్రధాన కారణం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమనేన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన దేశానికి అపూర్వ సేవలు అందించారని కొనియాడారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తంగా వ్యాప్తి చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ గుట్టపైకి మెట్ల నిర్మాణం పూర్తి:పోట్లపల్లి శ్రీధర్ రావు



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14** చిల్పూర్ దేవస్థానం గుట్ట పైకి ఎక్కడానికి మెట్లు నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా మెట్టుకు ఒక కొబ్బరికాయ చొప్పున 580 మెట్లకు 580 కొబ్బరికాయలు కొడుతూ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ప్రారంభించడం జరిగింది. దేవస్థాన అభివృద్ధి పనుల్లో భాగంగా మెట్లు కట్టించాలి అని గతంలో కోరుకోగా నేడు పూర్తయిన సందర్భంగా మొక్కుబడులు చెల్లించి ఆనందం వ్యక్తం చేసారు. దేవస్థాన అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాస్టర్ ప్లాన్ తో ఉన్నారని త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానం డైరెక్టర్లు, కౌన్సిలర్లు చిల్పూర్ మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచ్లు ,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు, పల్లగుట్ట గ్రామ నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**- రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**







**తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 14**
భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన కల్పించిన హక్కులే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి, కులానికి, మతానికి పరిమితమైన నాయకుడు కాదని, దేశంలోని ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించిన మహనీయుడని తెలిపారు. "అంబేద్కర్ మనకు అండగా ఉన్నందువల్లే ఈరోజు మనం వెలుగులో జీవిస్తున్నాం" అని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, మహిళలు ఓటు హక్కు వినియోగించుకోవడం, విద్య పొందడం వంటి హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. లేబర్ చట్టాలు, ఎనిమిది గంటల పని విధానం, మహిళలకు ప్రసూతి సెలవులు, హిందూ కోడ్ బిల్ వంటి కీలక సంస్కరణలు తీసుకువచ్చారని వివరించారు. పేదవాడైనా, ధనవంతుడైనా సమానంగా ఒకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలపరిచారని చెప్పారు. దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని, మన రాజ్యాంగాన్ని ఇతర దేశాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న మహిళా బిల్లుపై కూడా స్పష్టత లేకపోవడం విచారకరమని, ఒక పార్లమెంట్ సభ్యురాలిగా తనకు కూడా పూర్తి వివరాలు అందలేదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడే విధానాలే అమలులోకి రావాలని, అప్పుడు మాత్రమే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. చదువు ఒక్కటే మనల్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకువస్తుందని, విద్యనే మన జీవితాలను మార్చే శక్తివంతమైన ఆయుధంగా భావించాలని సూచించారు. అలాగే ఓటు హక్కు ద్వారా మనల్ని మనమే పరిపాలించుకునే శక్తిని అంబేద్కర్ ఇచ్చారని గుర్తుచేశారు. దళితులు ఐక్యంగా ఉండి, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి పాల్గొన్నారు.

# విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య







**తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 14**
అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమని, మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి మూలస్తంభమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు, సామాజిక వేత్తలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..బాలికలు విద్యతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని, మహిళ బలపడితేనే కుటుంబం, సమాజం, దేశం బలపడుతుందని స్పష్టం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్న ఎంపీ డా.కడియం కావ్య గారు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఒకప్పుడు మాత్రమే ఉన్న అంబేద్కర్ విగ్రహాలు నేడు దేశవ్యాప్తంగా గౌరవ స్థానం పొందడం ఆయన ఆలోచనల ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. దేశంలో మనువాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ సామాజిక విభజనకు దారి తీస్తోందని ఆరోపించారు. ఎస్సీ వర్గాల హక్కులను పరిమితం చేసే చర్యలు తీసుకుంటూ, మత స్వేచ్ఛపై కూడా ఆంక్షలు విధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎస్సీలు మత మార్పిడి చేసుకుంటే హక్కులను కుదించే విధానాలు అమలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కేంద్ర బీజేపీ మళ్లీ ఎస్సిలను వెలివాడలకు నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లులపై స్పష్టత లేకుండా కేంద్రం వ్యవహరిస్తోందని, మహిళల హక్కుల విషయంలో గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. ట్రాన్స్‌జెండర్ హక్కుల విషయంలో కూడా వివక్షత చూపుతూ, వ్యక్తిగత గుర్తింపును అంగీకరించని విధానాలను తీసుకువస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, సమాజ సేవా భావనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్య ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు







**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. శివునిపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మానవతావాది, సంస్కరణవాది అని కొనియాడారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అనేక శతాబ్దాలుగా అణచివేతకు, అవమానాలకు గురవుతున్న దళిత సమాజానికి సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో హక్కులను, రిజర్వేషన్లను కల్పించారని అన్నారు. నేడు నా లాంటి ఎంతో మంది సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగారంటే అది అంబేద్కర్ కృషి వలనే అని అన్నారు. కొందరు రాజ్యాంగానికి తూట్లు పొడవాలని, దళితుల రిజర్వేషన్లను కలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కుల విద్వేషాలను, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఇటీవల సుప్రీం కోర్టు దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవని ఇచ్చిన తీర్పు సరైనది కాదని అన్నారు. పుట్టుకతోనే కులం వస్తుందని కానీ మతం మధ్యలో వస్తుందని అన్నారు. దేశంలో కుల వ్యవస్థ ఉన్నన్ని రోజులు, అంటరానితనం, అసమానతలు, అవమానాలు ఉన్నన్ని రోజులు రిజర్వేషన్లు కొనసాగాలని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై, దళితుల రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని తెలిపారు. పోరాడాలంటే అవగాహన, చైతన్యం, చదువు అవసరమని దళితులందరూ చదువును ఆయుధంగా చేసుకొని ఐక్యంగా మన హక్కులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి అంబేద్కర్ సచివాలయంగా నామకరణం చేసి నివాళులు అర్పిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, తహసీల్దార్ స్వప్న, ఎంపిడివో జయశ్రీ, దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం మన వాదాన్ని తిప్పికొడదాం

- ఎం సి పి ఐ యు వరంగల్ నగర కమిటీ
- సెమినార్ లో వక్తల పిలుపు





**తెలుగు గళం న్యూస్ వరంగల్ ఏప్రిల్ 14**
భారత భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని మనవాదాన్ని తిప్పి కొట్టాలని వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వరంగల్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన మనువాదం భారత రాజ్యాంగం ప్రభావం అనే అంశం పైన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు సంగతి సాంబయ్య గోన కుమారస్వామిలు హాజరయ్యే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య వక్తగా మాలోతు సాగర్ హాజరై వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలుగు రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు క్రిస్టియన్స్ గా మారిన దళితులకి ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు వర్తించవని తీర్పు చెప్పటం సిగ్గుచేటు అని అన్నారు భారతీయ సమాజంలో ప్రపంచంలో అనేక రుగ్మతలు ఉన్నాయని అన్నారు కుల వ్యవస్థ ఉన్నంతకాలం వివిధ కులాలలో ఉన్న శ్రామిక వర్గాల మధ్య ఐక్యత అంత సులభం కాదని ఈ కుల వ్యవస్థ యొక్క ప్రభావం ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక రంగాలపైన విపరీతంగా ఉందన్నారు. అలాంటి కుల వ్యవస్థను బిజెపి ఆర్ఎస్ఎస్ సంస్థలు కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారని వాటిని పెంచి పోయిస్తున్నారు అని అయన అన్నారు. బిజెపి పాలనలో భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు ఈ క్రమంలో దళితులు మైనారిటీలు క్రిస్టియన్లు ఆదివాసులపైన విపరీతంగా దాడులు జరుగుతున్నాయని అన్నారు ఆర్ఎస్ఎస్ బిజెపి పెంచి పోషిస్తున్న మనువాద సిద్ధాంతాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి హంస రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఎగేని మల్లికార్జున్ ప్రత్యూష గనేపాక ఓదెలు ఇత నగేష్ నర్సయ్య ప్రభాకర్ నగర గోవర్ధన్ రాజు నాయకులు ఐలయ్య బాపు రామస్వామి పూలమ్మ ఆశబేగం నవీన తదితరులు పాల్గొన్నారు.

# పాముసూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14**
స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై మనిషా,గ్రామ సర్పంచి పోలెపల్లి సంపత్ రెడ్డి,సభ అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత కలకోల యాదగిరి మరియు విగ్రహ దాతలు యుగంధర్ రెడ్డి,డాక్టర్ కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కలకోల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను విన్నవించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు రిజర్వేషన్లు కల్పించారని బీసీలకు 27 శాతం ఎస్సీలకు 15 శాతం ఎస్టీలకు 7 శాతం రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలనే ఉద్దేశంతో మహానుభావులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. అనంతరం విగ్రహ దాతలు డాక్టర్ కర్ణాకర్ రెడ్డిఇనుగాల యుగంధర్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచి పోలెపల్లి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ తాళ్లపల్లి జయ, దళిత కలకోల యాదగిరి మరియు వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు







**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఏప్రిల్ 14**
సిఐటియూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రహమత్ నగర్ డివిజన్‌లోని రెండు బొమ్మల వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మోతి నగర్ అడ్డా వద్ద, అలాగే జవహర్ నగర్ ఆటో స్టాండ్ వద్ద కూడా పూలమాలలు వేసి అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ జోన్ కార్యదర్శి రాపర్తి అశోక్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ ఫలితంగా ప్రజలకు లభించిన హక్కులు, చట్టాలు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ప్రజల హక్కులను కుదించే చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగం కాని శక్తులు దేశాన్ని పాలిస్తూ రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా కార్మిక వర్గం, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియూ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు దేవదాస్, బాలయ్య, లక్ష్మణ్, భాగ్యరాజ్, బాలు, సోమేశ్, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోహత్యల నిషేధ చట్టాన్ని అమలు చేయాలి



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14**
హనుమాన్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు బండారి పవన్ రెడ్డి పిలుపు మేరకు పసునూరి సందీప్ కుమార్ స్టేషన్ ఘనపూర్ లో మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది. స్టేషన్ ఘనపూర్ లో జరుగుతున్న గోహత్యల నిషేధ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేకుండా నడుస్తున్న గోవదశాలలపై త క్షణ చర్యలు తీసుకొని మూసివేయాలని కోరారు.

# జనగామలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**తెలుగు గళం న్యూస్ జనగామ, ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం అందించిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ రూపొందిౕంచిన భారత రాజ్యాంగం వల్ల ముస్లిం మైనార్టీలకు విశేష లాభాలు కలిగాయని, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ రోజు ముస్లింలు ఉన్నత విద్యలు అభ్యసించగలగడం కూడా రాజ్యాంగ ప్రసాదమేనని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఎవరైనా విస్మరించడం అనేది అంబేద్కర్ ని అవమానించినట్లేనని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా జీవించడం ఎంతో అవసరమని అన్నారు. మనం రాజ్యాంగాన్ని గౌరవించడం ద్వారానే అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అర్పించినవారమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్, ఏసీపీ, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, సీఐ, కౌన్సిలర్లు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, మేధావులు, కళాకారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# చెంచుపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కూలీలకు మజ్జిగ,ఓఆర్ఎస్ పంపిణీ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం చెంచుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేశారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. శారీరకంగా కష్టపడి పనిచేసే ఉపాధి హామీ కూలీలు ఎండదెబ్బకు గురికాకుండా ఉండేందుకు మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి పానీయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జెల్ల రాము మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల ప్రకారం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అవసరమని అన్నారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇండ్ల భద్రమ్మ, గ్రామ కార్యదర్శి నరేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతిని తరిమి కొట్టడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి: సిపిఎం నాయకులు



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాలంలో రాజ్యాంగ విలువలకు ప్రమాదం ఏర్పడిందని, దాని స్థానంలో మనుస్మృతి ఆలోచనలను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత అణగారిన వర్గాలపై దాడులు పెరిగాయని, మతతత్వం, కులతత్వం విస్తరిస్తోందని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు దూసుకుపోతుండగా, మన దేశంలో మూఢనమ్మకాలు పెరిగి అభివృద్ధి మందగించిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ విధానాలతో దేశాన్ని వెనక్కి నెడుతున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి మనుస్మృతిని దేశం నుంచి తరిమికొట్టడమే అంబేద్కర్ కి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఇందుకోసం సామాజిక, లౌకిక శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మంద మహేందర్, శిలుముల్లా భాస్కర్, నాయకులు లింగమైన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్14(తెలుగుగళం)న్యూస్:**సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ గారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెలంగాణ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆదర్శనీయులు గొప్ప సంఘసంస్కర్త, అంబేద్కర్ బాటలో ప్రతి ఒక్కరూ పయనించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని కేక్ కటింగ్ చేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో: అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు పద్మావతి, సైదిరెడ్డి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ డిపో కమిటీ కల్లేపల్లి సర్వేశ్వరరావు, పి. రాఘవులు, ముత్తయ్య, బాలస్వామి,వెంకటయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం, ఏప్రిల్ 15 2026



# అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన సామాజిక పోరాటాలను చేపట్టాలి

**మనువాదంపై పోరాడటమే అంబేద్కర్ కిచ్చే నిజమైన నివాళి**
**- కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**




**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 15, ఖమ్మం జిల్లా :** బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన సామాజిక పోరాటాలను చేపట్టాలని, మనువాదంపై పోరాడటమే అంబేద్కర్ కిచ్చే నిజమైన నివాళి అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ లోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో పాలిస్తున్న పాలకులు తమ మనువాద సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దాంట్లో భాగంగానే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపైన, మహిళలపైన దాడులు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని వారు విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపర్చిన 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ సంపన్న వర్గాలకు కొమ్ముగాస్తున్నారని వారు స్పష్టం చేశారు. అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమానత్వం సాధనకోసం వర్గ ప్రజా సామాజిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, బివికె మేనేజర్ వై శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి, కర్లకుంట నరేష్, చెరుకుపల్లి వీరభద్రం, ఎస్ కె సైదులు, సుభాష్ పివాల్, గుమ్మడి భిక్షం, మందుల వెంకన్న, జార్జి, వరకుమార్, నర్సయ్య, ఎస్ రాంబాబు, ఐద్వా నాయకురాళ్లు నాగసులోచన, బేగం, నందిపాటి పావని, అమరావతి, అరుణ, బీబీ పాల్గొన్నారు.

## జాఫర్‌గడ్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా



**తెలుగు గళం న్యూస్ జాఫర్‌గడ్, ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాఫర్‌గడ్ మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, జిల్లా పోరం అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాటికాయల రాజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ కులమత భేదాలు లేని సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. దళితులపై వివక్ష నిర్మూలనకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. రాజ్యాంగ రచన ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా ఆయనను అభివర్ణించారు. అనంతరం మండల కేంద్రంలో డీజే సౌండ్స్‌తో ర్యాలీ నిర్వహించారు. అదే సమయంలో ఎస్ఐ బత్తుల రామరావు "డోంట్ డ్రైవ్ వితౌట్ హెల్మెట్" కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుల్ల మోహన్ రావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపెల్లి ప్రభాకర్, తిమ్మపురం సర్పంచ్ పులి సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ ఇల్లందల బేబీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు ఇల్లందల మొగిలి, జ్యోతి యాకయ్య, తాటికాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర ్పంచ్‌లు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా బిర్యానీ పంపిణీ

**- ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 14**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.
కొడకండ్ల మండలం పాఖాల గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మయ్య -- విజయ దంపతులు, ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రేరణ పొంది, అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని ముందుకు వచ్చారు.
ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ న్యూ ఎమ్మెల్యే కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలు, బిక్షాటకులకు బిర్యానీ ప్యాకెట్లు మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ముందుగా సీతారామపురం వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, పరిస్థితుల దృష్ట్యా నగరంలోని అభాగ్యులకు సేవ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్‌కు చెందిన నాగ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎలెన్ క్రిస్టీ పాల్గొని దంపతులను అభినందించారు. ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, పానుగంటి లక్ష్మయ్య -- విజయ దంపతుల సేవా భావం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అనేక మంది నిరుపేదలు ఒక్కపూట భోజనం కోసం ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి సహాయం చేయడానికి యువత, నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలుగు గళం హనుమకొండ, ఏప్రిల్ 14** భారత రాజ్యాంగ నిర్మాత డా. బీమ్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్ పాషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి విద్యార్థి జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌డీ చదువుతున్న విద్యార్థులు శ్రీశైలం, రాజు, సందీప్, నితీష్, వెంకటేష్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన పెంచడంలో ఉపయోగకరంగా నిలిచింది.

## బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బి.వి.కె) ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి





**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 15, ఖమ్మం జిల్లా :** బోడేపూడి విజ్ఞాన కేంద్రం( బి వి కె) ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఆధ్వర్యంలో నేడు అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది..అదేవిధంగా 3 నెలల పాటు రెండవ దఫా ఉచిత కుట్టు మిషన్ శ్రామిక మహిళలు మరియు మధ్యతరగతి మహిళలలు నేర్చుకున్నారు.. నేర్చుకున్న వాటిని స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శనగా ఏర్పాటు చేశారు..అనంతరం జరిగిన సభలో బి వి కె చైర్మన్ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం బి వి కె ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం వారి చైతన్యానికి నిదర్శనం అన్నారు.. అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్ని కులాలు అన్ని మతాలు కలిసి జీవించాలని హక్కులకై పోరాడాలని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అప్పుడే మనమంతా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు.. బివికె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో నేర్పిన వారందరికీ బివికె తరపున ఉచిత మిషన్ లు అందచేయడం జరిగిందని నేడు రెండవ బ్యాచ్ కూడా నేర్చుకొని వెళ్ళడం గర్వంగా ఉందని అన్నారు.. శిక్షణ ఇచ్చిన పి ప్రమీల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమానికి నన్నక గోవిందరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో వాసిరెడ్ వీరభద్రం, సామినేని నాగేశ్వరరావు, ఎస్ కె అఫ్జల్, పి ప్రమీల, నెల్లూరి వీరబాబు, జి శ్రీదేవి, వెంకట లక్ష్మి, నాగేశ్వరరావు, రాధాక్రిష్ణ, లాలమ్మ, కోటేశ్వరి, భూలక్ష్మీ మరియు కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలు అందరూ పాల్గొని అంబేద్కర్ కు నివాళు లు అర్పించారు..

## రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**
**అంబేద్కర్ గారి జన్మస్థలాన్ని భీమ్ జన్మభూమిగా**
**ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రదేశాన్ని దీక్ష భూమిగా**
**ఆయన చివరి శ్వాస విడిచిన ప్రదేశాన్ని మహా పరినిర్వాణ స్థలంగా**
**ఆయన అంత్యక్రియలు జరిగిన ప్రదేశాన్ని చైత్య భూమిగా**





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 14** నర్సంపేట పట్టణంలో భారత రాజ్యాంగా నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరిం చుకుంటూ,పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ గారు,ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు,ఇలాంటి మహనీయున్ని భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ జయంతిని,ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నరేంద్ర మోదీ ప్రత్యేక కృషి చేశారు ప్రధాని నరేంద్ర మోదీలి ప్రభుత్వం అంబేద్కర్ జ్ఞాపకార్థంగా 5 ప్రదేశాలను అభివృద్ధి చేసి,ఆ 5 ప్రదేశాలను అంబేద్కర్ పంచతీర్థాలుగా నామకరణము చేశారు తను లండన్ లో చదువుకునేటప్పుడు నివసించిన ఇల్లు ను లండన్ హౌస్ గా నామకరణం చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది. బీజేపీ ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కర్ గారికి అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రధానం చేసిందని,భారతదేశపు సామాజిక నిర్మాణాన్ని అద్వితీయ పాత్రను పోషించిన అత్యున్నత పురస్కారమిచ్చి గౌరవించుకుంది ,అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రాజా రాణి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికారా ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ మండల అధ్యక్షులు అబోత్ రాజు,నియోజకవర్గ యువ మోర్చా నాయకులు జూలూరు మనీష్ గౌడ్, సీనియర్ శీలం సత్యనారాయణ, దుగ్యాల సమ్మయ్య, పోనుగోడు రవీంద్ర చారి, గోలి యుగేందర్,మాజీ ఎంపీటీసీ భాష బోయిన రాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము,పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, పురాణి రమేష్,కార్యదర్శులు సామల ప్రవీణ్, మాస్ శివ, అశోక్, ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రాజేందర్ , శోభన్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అబ్బరబోయిన రాజు, చిలువేరు అన్వేష్, సామల సాయి,పట్టణ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పట్టణంలో ఘనంగా బాబా సాహెబ్ జయంతి వేడుకలు



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 14**
వరంగల్ జిల్లా: వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించబడిన,డా. బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలకు నియోజకవర్గ శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మండలంలోని ఇల్లంద గ్రామంలో కూడా ఎమ్మెల్యే నాగరాజు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని కి గజమాల వేసి ఘనంగా సన్మానించి బడి పిల్లలకు నోటు బుక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ అధ్యక్షుడు అబిడీ రాజ్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,బీసీ విభాగం నాంపల్లి యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్,ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రేగొండ లో 'అరైవ్-అలైవ్' కార్యక్రమం

**- రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన, ప్రతిజ్ఞ**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని రేగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై డి. సుధాకర్, కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మండలాల యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.నేటి రోజుల్లో రోడ్డు ప్రమాదాలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, బాధ్యతతో వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. అదేవిధంగా డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం నివారించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.అనంతరం పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతతో కలిసి రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పై అవగాహన పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, ప్రజలు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో క్రమశిక్షణ, బాధ్యతతో జీవించాలని సంకల్పించారు. రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం వల్ల ప్రమాదాలు తగ్గి ప్రజల ప్రాణాలు రక్షించబడతాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.మొత్తం మీద అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అఫ్ ఇండియా సభ్యులు.



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్14(తెలుగుగళం)న్యూస్:**సత్తుపల్లి పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సత్తుపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా కేక్ కటింగ్ నిర్వహించి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు, మెరిపే సురేష్ సౌత్ ఇండియా( జాయింట్ కన్వీనర్ ) , షేక్ ఖాజామొహిద్దీన్ తెలంగాణ స్టేట్ ( వెల్ఫేర్ సెక్రటరీ ) , గ్రిద్దలూరు నాగేశ్వరరావు ఏపీ స్టేట్ (ఆర్గనైజయింగ్ సెక్రటరీ ), ఉగ్రపల్లి శివరాం తెలంగాణ స్టేట్ (ఆర్గనైజయింగ్ సెక్రటరీ ), చక్రాల కోటేశ్వరరావు ఖమ్మం డిస్ట్రిక్ట్ (కోఆర్డినేటర్ ) పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణపై ఆయన చూపిన మార్గదర్శకతను కొనియాడారు.

# రేగొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పట్టేం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, యువజనులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై గారిని కలిసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు.అలాగే మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాల యాలను సందర్శించి ఉద్యోగులకు డాక్టర్ అంబేద్కర్ చిత్రప టాలను అందజేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయుడు మోరే అశోక్, పున్నం రవి, ఏనుగు రవీందర్, మైసా బిక్షపతి, వానరసి అజయ్, మేకల రవికుమార్, రొంటాల సదయ్య, సాంబయ్య, కోయిల క్రాంతి, ముద్దమ్మల్ల నరేష్, భాస్కర్, పున్నం సాయి, ఆలూరి బాబు, మైసా సాంబయ్య, మైసా స్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతం కావడంతో పాల్గొన్న వారు సంతోషం వ్యక్తం చేస్తూ, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు.

# పూలే--అంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**- సమాజ సేవకుల ఆశయ సాధనకు కృషి చేయాలి:ఎమ్మెల్యే గండ్ర**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 11 నుండి 30 వరకు పూలే--అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు సమాజంలో సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిస్వార్థంగా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తలని కొనియాడారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిన్ననాటి నుంచే అనేక అసమానతలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి,భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని పేర్కొన్నారు.పూలే, అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంక్షేమ వేదిక నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్వపురం అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135 జయంతి వేడుకలు





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 14**
నర్సంపేట పట్టణంలోని సర్వపురం గ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ అధ్యక్షులు వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ,మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాలర్పించారు.భారత దేశ సామాజిక వేత్త,న్యాయ కోవిధుడు రాజకీయ నాయకులు ఆర్థికవేత్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన యొక్క జీవితంలో ఎన్నో కష్టాలను అంటరానితనాన్ని అవమానాలను ఎదుర్కొని కటిక పేదరికం అనుభవించి ఉన్నతమైన చదువులు చదివి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది..భారతదేశానికి భారత రాజ్యాంగనీ అందించడం జరిగింది అని కొనియాడారు భారత దేశ ప్రజలమైన మనమంతా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించి ప్రతి ఒక్కరు కూడా ఉన్నత విద్యావంతులుగా మేధావులుగా,రాజకీయ నాయకులుగా ఎదిగి ఈ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుకున్నారు. అతి త్వరలోనే గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారు సహకారంతో నూతన కమిటీ హాల్ బిల్డింగ్ కోసమై నిధులు మంజూరు చేయించి.. వచ్చే అంబేద్కర్ జయంతిలోపు కమిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మున్సిపల్ కౌన్సిలర్స్,దళిత ప్రజా సంఘాల నాయకులతో,సర్వపురం గ్రామ మహిళలతో కలిసి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళితరత్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కల్లపల్లి ప్రణయ్ దీప్ మాదిగ రిటైర్డ్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు,దళిత రత్న అందే రవి మాదిగ ,ప్రభుత్వ ఉపాధ్యాయులు గుంటి ప్రకాష్ గుంటి శ్రీనివాస్,రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య ,కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు పంబి వంశీ ,స్థానిక 22వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బాణాల ప్రసన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చిన్నారి మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన శుభోదయం న్యూస్ రిపోర్టర్ మంతెన సురేష్ కుమార్తె మంతెన హర్షిని అనారోగ్యంతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ విషాద వార్త తెలుసుకున్న రేగొండ బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కొలేపాక బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి, మంతెన సురేష్‌కు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం చిన్నారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి మృతి ఎంతో బాధాకరమని, ఈ లోటును ఎవరూ పూడ్చలేరని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రేగొండ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్,బిఆర్ఎస్ బీసీ సంఘం అధ్యక్షుడు బండి రమేష్ తదితర నాయకులు పాల్గొని చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.చిన్నారి మృతిపై స్థానిక ప్రజలు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ,కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# వేలేరు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ





**వేలేరు (తెలుగు గళం) ఏప్రిల్ 14:**
వేలేరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ,అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు,వేలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి టెంకాయ సమర్పించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు దైవంతో సమానమని,ఆయన ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ ప్రజలందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకర్, మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**- ప్రజల్లో అవగాహనకు విస్తృత కార్యక్రమాలు**




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని చెప్పారు. వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. మొదటి రోజు అగ్నిమాపక కేంద్రంలో అమరవీరులకు నివాళులు అర్పించడం, రెండవ రోజు ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు, మూడవ రోజు గృహాల్లో ఎల్పిజి మరియు విద్యుత్ అగ్ని ప్రమాదాల నివారణపై సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలుగవ రోజు ఆసుపత్రుల్లో, ఐదవ రోజు పెట్రోల్ బంకులు మరియు పరిశ్రమల్లో, ఆరవ రోజు ఫంక్షన్ హాళ్లు, పాఠశాలలు, కళాశాలలు, సినిమా థియేటర్లలో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఏడవ రోజు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్, బీసీ అభివృద్ధి అధికారి ఇందిర, అగ్నిమాపక అధికారులు శ్రీనివాస్, రవి, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి** భూపాలపల్లి ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది,నర్సింగ్ అధికారులు,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు నర్సింగ్ సిబ్బంది మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో ప్రతి రోగికి సమానంగా సేవలు అందించడం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణమని తెలిపారు.సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. రమ్యప్రియ, నర్సింగ్ సూపరింటెండెంట్లు జెస్సి బ్యూలా, జయలక్ష్మి, సీనియర్ నర్సింగ్ అధికారులు బి.ఈ. రాణి, లచ్చమ్మ, పద్మజ, ఉమా మహేశ్వరీ పాల్గొన్నారు. అలాగే టీఎన్‌ఓఏ జిల్లా అధ్యక్షుడు జన్ను కుమార్, రణధీర్, ఆకాష్, గణేష్, సురేష్, అశోక్, రమ్య, గౌతమి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు అంబేద్కర్ ఆశయాలను జీవితంలో ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం మరియు న్యాయం సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వైద్యశాలలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి"

**- సిపిఎం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు"**



**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 14(తెలుగుగళం) న్యూస్:** సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు, పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని తెలిపారు. సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ఆయన ఆలోచనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నేతలపాటి ఝాన్సీ, చాలా రమేష్, మీసాల సంపత్, వెంకట్రావు, కార్తీక్, కుమార్, ఆలీ, వెంకటేశ్వరరావు, సురేష్, నరేష్ రెడ్డి, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు**





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 14**
వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, ఎ సి పి రవీందర్ రెడ్డి ,పట్టణ సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలనీ అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని,ఆయన అందరివాడని అంబేద్కర్ గారు చూపిన సమానత్వం,స్వేచ్ఛ,సౌభ్రాతృత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. యువత అంబేద్కర్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉన్నత విద్యను అభ్యసించి,సామాజిక న్యాయం కోసం కృషి చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో ప్రజలతో రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామని, సురక్షిత ప్రయాణం చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై,మున్సిపల్ కౌన్సిలర్స్,దళిత ప్రజా సంఘాల నాయకులు,మాజీ మార్కెట్ చైర్మన్,పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు,పట్టణ కాంగ్రెస్ యూత్ నాయకులు,మున్సిపల్ శాఖ అధికారులు,పోలీస్ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





**ధర్మసాగర్ తెలుగు గళం ఏప్రిల్ 14**
ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహ కమిటీ మరియు గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమాదేవి,రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ త్యాగాలు మరియు సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం స్థాపన కోసం ఆయన చేసిన కృషి విశేషమని, ముఖ్యంగా మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సర్పంచ్ బొమ్మినేని రమాదేవి రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ,తన సర్పంచ్ పదవీకాలంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరగడం తనకు ఎంతో గర్వకారణమని చెప్పారు. కుల, మత భేదాలు లేకుండా గ్రామ ప్రజలందరూ కలిసి కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విగ్రహ కమిటీ అధ్యక్షుడు బరిగేల రాజు, ప్రధాన కార్యదర్శి బైరపాక బాలస్వామి,విగ్రహ దాత బరిగేల విక్టోరియా ప్రసంగి,మాజీ తొలి ఎంపీటీసీ ఓరుగంటి వనమాల యాదగిరి, మాజీ ఎంపిటిసి బైరపాక పద్మ జ్యోజి,కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# నారాయణగిరి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**ధర్మసాగర్ (తెలుగు గళం) ఏప్రిల్ 14:**
ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ రేణుక కుమారస్వామి, విపిఓ సురేష్, కానిస్టేబుల్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, అంబేద్కర్ చిన్ననాటి నుండి రాజ్యాంగ నిర్మాణం వరకు ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదుర్కొని దేశానికి సమానత్వం, న్యాయం అందించే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. కమిటీ అధ్యక్షుడు వక్కల రాజశేఖర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. వార్డు మెంబర్ రావుల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో కుల, మత భేదాలు లేకుండా ఐక్యంగా ముందుకు సాగడం అంబేద్కర్ ఆశయం అని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు వక్కల ప్రభాకర్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజరపు .ప్రశాంత్ ,వక్కల.రజినికాంత్ ,వక్కల రనీల్, చల్లూరి ప్రశాంత్ ,వక్కల సుమన్ ,గోకల పవన్ ,వక్కల అక్షిత్,వక్కల రుసన్,గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు

# రేగొండలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, దళిత బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా అంబేద్కర్ గారి సేవలను కొనియాడారు. దేశ సామాజిక నిర్మాణంలో ఆయన పాత్ర అపూర్వమని, సమానత్వం కోసం చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి వారసత్వాన్ని భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ కాలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారికి అత్యున్నత "భారతరత్న" పురస్కారం ప్రదానం చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంటు కో-కన్వీనర్ లింగంపెల్లి ప్రసాదరావు రాజ్యాంగ పీఠికను చదివించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, గన్రెడ్డి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్, మండల కార్యదర్శి మొగుళ్ళ నరహరి,సాదు దేవేందర్, బూత్ అధ్యక్షులు చల్ల విక్రం, పున్నం రఘు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో భూపాలపల్లి అభివృద్ధి--ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి





డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తిగా భూపాలపల్లి జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి తదితరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.7 కోట్లు, రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని చెప్పారు. గణపురం మండలం మైలారం గ్రామంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతోందన్నారు. భూపాలపల్లి--గూడెప్పాడు మార్గంలో రూ.664 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, అలాగే బైపాస్ రహదారి కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని, చట్ట విరుద్ధ చర్యలకు తావులేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రహదారి విస్తరణలో దుకాణాలు తొలగించిన వారికి మున్సిపాలిటీ ద్వారా షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు. గ్రంథాలయాల్లో అంబేద్కర్‌పై విస్తృతంగా పుస్తకాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని, తన నిధులతో పుస్తకాలను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌పై నిర్వహించిన ఉపన్యాస పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అవసరమైన పరికరాల పంపిణీపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులను అందించారని, ఆర్టికల్ 14, 17 ద్వారా ప్రాథమిక హక్కులను సమాజానికి అందించారని తెలిపారు. విద్య ద్వారానే మనిషి ఉన్నత స్థాయికి చేరుకుంటాడని, విద్యార్థులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత గాథ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. రహదారి భద్రతపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని, హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వ అధికార్ల సమన్వయంతో మిషన్ భగీరథ పైపులను, కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తున్న కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు!





**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం ఏప్రిల్ 15, ఖమ్మం జిల్లా :** 48వ డివిజన్ గణేష్ నగర్ ప్రాంతంలో ప్రజలకు మంచినీటి కష్టాలకు చెక్ పెట్టే విధంగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మిషన్ భగీరథ పైపులను ప్రభుత్వం అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేస్తూ పైపుల ఏర్పాటు చేసే క్రమంలో అడ్డుగా వస్తున్న బండ రాళ్లను తొలగించి పూర్తిస్థాయిలో పారదర్శకంగా భగీరథ పైపుల ఏర్పాటు చేస్తూ అదేవిధంగా ఈ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో విద్యుత్ అధికారులచే కొత్త స్తంభాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. డివిజన్ లో జరుగుతున్న ఈ అభివృద్ధి పనుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దళారుల దగా కు మేము గురి కావాలా?

**చౌడవరం లో ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభానికి నోచుకోక రైతులు ఇబ్బందులు"**







**వేంసూర్ ఏప్రిల్ 14 (తెలుగు గళం )న్యూస్:సత్తుపల్లి**

నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల చౌడవరం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంకను ప్రారంభించకపోవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల నుంచి వడ్లు ఆరబోసి ఉన్నామని, అధికారులు ఇంకను కొనుగోలు ప్రారంభించలేదని, వాతావరణం మార్పులు వలన వర్షాలు కురిస్తే ధాన్యం పాడై ముక్కిపోతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షానికి పాడైతే ఆ రైతు వేదన వర్ణనాతీతం. అందువలన అధికారులు తొందరగా స్పందించి కొనుగోలు కేంద్రం ప్రారంభించి వడ్లు కొనుగోలు చేస్తే రైతుల ఇబ్బందులు తొలుగుతాయని, రైతులకు ఉపశమనం కలుగుతుందని, మీడియో వద్ద తమ బాధను తెలియజేసినారు. ఐకెపి సంబంధిత అధికారి ఏపిఎం ని దీని గురించి వివరణ కోరగా గురు, శుక్రవారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఏ పిఎం సుబ్బారావుని రైతులు అడుగగా డ్వాక్రా మహిళల సహకారంతోనే వడ్లు కొనుగోలు ప్రారంభిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రం త్వరగా ప్రారంభించాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యాన్ని బయట కొనుగోలుదారులకి అమ్మాలంటే చాలా తక్కువ రేటుకే అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. వడ్లకు మంచి గిట్టుబాటు ధర రావాలంటే దళారులను నమ్మకుండా ప్రభుత్వానికి నేరుగా అమ్మితేనే రైతులు లాభపడతారని రైతులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో:చౌడవరం సర్పంచ్ నల్లిపోయిన అంజమ్మ చిన్నకృష్ణ, ఉప సర్పంచ్ గొర్ల సత్యనారాయణరెడ్డి, రైతు సంఘం సభ్యులు తక్కెళ్ళపాటి శేషయ్య, మారిశెట్టి నరసింహారావు, చెరుకు ప్రతాపరెడ్డి, జంగా జమలయ్య, రామదాసు, మాదాసు సత్యం, లక్కన బోయిన నాగేశ్వరావు, అట్లా వెంకటేశ్వరరావు, నిడిగొండ లక్ష్మణరావు, సిద్దిన బోయిన వీర్రాజు, పసుమర్తి హనుమంతరావు, మాదాసు తాతయ్య, నాగా నరసింహస్వామి, నల్లిపోయిన బాలకృష్ణ, మొగలపువ్వు కృష్ణయ్య, ఇడుపులపాటి దుర్గయ్య, పాలగాని చిన్నోడు పాల్గొన్నారు.

# 48వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం





**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం ఏప్రిల్ 15, ఖమ్మం జిల్లా :**

స్థానిక 48వ డివిజన్లో దానవాయిగూడెం పార్కు దగ్గర సోమవారం నాడు కాంగ్రెస్ డివిజన్ నాయకుడు అల్లే సాయి కిరణ్, బోజట్ల సత్యనారాయణ, సింగం అంజయ్య కంకిపాటి శ్రీనివాసరావువారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో ఈరోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అల్లె సాయికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో 48వ డివిజన్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నిటినీ అమలు చేసి ప్రజలకు చేరవేస్తుందని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కోయ బాలాజీ, వార శివ, ఎస్కే జహీర్, మేచిని రామకృష్ణ, యాక లక్ష్మి, తరుణ్, సారంగపాణి, రాహుల్ రెడ్డి, కిషోర్, మూర్తి, మరియు కాంగ్రెస్ నాయకులు ఆశ వర్కర్లు ఆర్పీల అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ చిత్రపటంతో సిపిఎం కార్యాలయం నుండి ప్రదర్శన**





**తెలుగు గళం న్యూస్, గార్ల / ఏప్రిల్ 15, మహబూబాబాద్ జిల్లా :** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు, ఐద్వా, తదితర సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని స్థానిక నెహ్రూ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా పోరాడిన అంబేద్కర్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి.వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, మల్లెల నాగమణి, చింత ఎల్లయ్య, చింత మౌనిక, జి వీరభద్రం, ప్రవీణ్, సాయి, మల్లయ్య, ఇస్తారి, సర్వర్, కోటయ్య, సర్వయ్య, చందు,రమేష్, సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State.
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.